



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 191


పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 8 డిసెంబరు 2023


## భూమి పూజ చేసిన సి ఎం జగన్







**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థా నంలో రూ.216 కోట్ల విలువైన పనులకు భూమిపూజ నిర్వహించ డంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన సీఎం వైయ-స్.జగన్. అనంతరం కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి సీఎం వైయస్.జగన్‌కు వేద ఆశీర్వచనం అందించిన వేదపండితులు దర్శనం అనంతరం ముఖ్యమంత్రి వైయస్.జగన్‌కు తీర్ధప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందించిన డిప్యూటీసీఎం (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, దేవాదాయశాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, దేవస్థానం ఈవో కెఎస్ రామరావు, వేదపండితులు కార్యక్రమంలో పాల్గొన్న హెూంమంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ మహమ్మద్ రుహుల్లా, మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు.













## మేం పాలకులం కాదు.. సేవకులం

**● ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకే ఇందిరమ్మ రాజ్యం ● శుక్రవారం ప్రజాదర్బార్.. సీఎంగా రేవంత్ రెడ్డి తొలి ప్రసంగం ● తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం**



**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆయనతో ప్రమాణం చేయించారు. తొలుత సీఎంగా రేవంత్‌రెడ్డి ఆ తర్వాత మంత్రులతో గవర్నర్ ప్రమాణం చేయించారు.రేవంత్‌తో పాటు మరో 11 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. తెలంగాణ సీఎంగా ఆరు గ్యారంటీల తొలిఫైల్‌పై రేవంత్ సంతకం చేశారు. దివ్యాంగురాలు రజనీకి ఉద్యోగ నియామక పత్రంపై సీఎం అందజేశారు. డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క, మంత్రులుగా ఉ?త్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, డి. అనసూయ సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. తెలంగాణ ప్రజలకు ఇవాళే స్వేచ్ఛ లభించిందని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్బీ స్టేడియంలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రజలను ఉద్దేశించి తొలిసారి ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటుతో ఇక అంతటా సమానాభివృద్ధి సాధ్యం. తెలంగాణ ఆషామాషీగా ఏర్పడిన రాష్ట్రం కాదు. పోరాటాలతో త్యాగాలే పునాదులుగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. పదేళ్లుగా నిరంకుశత్వాన్ని రాష్ట్ర ప్రజలు మౌనంగా భరించారు. ఇప్పటికే ప్రగతిభవన్ ముందు ఉన్న ఇనుప కంచెలను బద్దలు కొట్టించాం. సంక్షేమం, అభివృద్ధి రాష్ట్రంగా తెలంగాణను తీర్చుదిద్దుతాం. శుక్రవారం ఉదయం 10 గంటలకు జ్యోతిరావుపూలే ప్రజాభవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తాం. మీ బిడ్డగా.. మీ సోదరుడిగా మీ బాధ్యతలను నేను నిర్వహిస్తా. మేం పాలకులం కాదు.. మీ సేవకులం. కార్యకర్తల కష్టాన్ని, శ్రమను గుర్తుపెట్టుకుంటా. పదేళ్లుగా కష్టపడిన కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా. విద్యార్థి, నిరుద్యోగ, అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.






## యువతరం కోసమే నా పోరాటం

**● ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆగాలి ● బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్**



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** విశాఖ ఉక్కు అంశం భావోద్వేగంతో కూడిన అంశమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. జీవితంలో ఎన్నో అపజయాలు ఎదుర్కొన్నా, ఏం జరిగినా జనసేనను మరో పార్టీలో విలీనం చేయనని ఆపార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. విశాఖలోని ఎస్.రాజా గ్రౌండ్‌లో నిర్వహించిన జనసేన బహిరంగ సభలో పవన్ మాట్లాడారు. విశాఖ ఉక్కు అంశం భావోద్వేగంతో కూడిన అంశమని అన్నారు. ఇదే విషయాన్ని కేంద్రంలోని పెద్దలకు సైతం చెప్పినట్లు పవన్ తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే ఎలాంటి భావోద్వేగాలకు దారి తీస్తుందో తెలియదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పోరాటం.. అన్ని జిల్లాలను ఏకం చేసిన నినాదం అని.. ప్రైవేటీకరణ కాకుండా ప్రయత్నం చేయగలిగామన్నారు. తాను ఎప్పుడూ ఎన్నికల కోసం ఆలోచించలేదని, ఒక తరం కోసం ఆలోచించినట్లు చెప్పారు. ఈ తరాన్ని కాపాడుకుంటూనే రాబోయే తరం కోసం పని చేస్తానన్నారు. తాను ఓట్ల కోసం రాలేదని, మార్పు కోసం ఓట్లు కావాలని పవన్ వెల్లడించారు.

**ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆగాలి :** అధికారం కోసం ఓట్లు అడగను. మార్పు కోసం ఓట్లు అడుగుతా. ఉత్తరాంధ్ర చైతన్యం ఉన్న నేల. అందరినీ ఆహ్వానించే నేల. ఉత్తరాంధ్ర ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్తున్నారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆగాలి. ఇక్కడే ఉపాధి అవకాశాలు ఉండాలి. కష్టం వస్తే ఆదుకుంటామని చెప్పేందుకే జాలర్లను ఆదుకున్నా. పదవుల కోసం నేను ఎప్పుడూ ఆలోచించలేదు. మీ ప్రేమ, అభిమానంతోనే పార్టీని నడపగలుగుతున్నా. ఉత్తరాంధ్రలో కాలుష్యం బాగా తగ్గాలి. ఉత్తరాంధ్రలోని 24 బీసీ కులాలను తెలంగాణలో గుర్తించడం లేదు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇక్కడి వైసీపీ నేతలు

- 2లో

# మర్యాద పూర్వకంగా డి జీ పి ని కలిసిన ప్రముఖులు



**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ డి జీ పి గా భాద్యతలు తీసుకున్న రవిగుప్త ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు విడియాల సంజయ్ కుమార్, కే మల్లిఖార్జున గుప్త.

# జనసేన నిరసన





**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం లో దుస్థితి పరిశీలించి నిరసన తెలిపిన జనసేన నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేష్ కుమార్, నాయకులు.

## అనివేటి మండప నిర్మాణానికి రూ 25 వేల విరాళం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం ఎంతో వైభవంగా శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలో ఆరు కోట్ల రూపాయలతో అమ్మవారి ఆలయ మొదటి దశ జీర్ణోదరణ కార్యక్రమం పూర్తయింది. రెండవదశ నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించే అనివేటి మండప నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. భక్తులు తమ వంతు విరాళాలు అందజేస్తున్నారు. గురువారం కీర్తిశేషులు బోరుబోట్ల వెంకట కృష్ణసాయి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని భానుమతి 25 వేల రూపాయలు అనివేటి మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంకమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్న భక్తులకు, దాతలకు వారి కుటుంబ సభ్యులకి అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కమిటీ సభ్యులు కొండూరు వసంతరావు కొడాలి కోటేశ్వరరావు, మాదాల మాల్యాద్రి ఉన్నారు.

## ఓటు అనే ఆయుధంతో పోరాడుదాం..

- బెజవాడ ప్రసాద్ - తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**కందుకూరు,కలంకౌంటర్ :**మనం వేసే ఓటు భవిష్యత్తును నిర్ణయిస్తుందని, 18 సంవత్సరాలు పూర్తి అయిన యువత ఈ నెల 9 వ తేదీ లోపు కొత్తగా ఓటర్ గా నమోదు చసుకోవాలను తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు, జగన్ రెడ్డి ప్రభుత్వం యువతను అన్ని విధాలా మోసం చేస్తూ కాలం వెల్లభుచ్చుతున్నదని, ఓటు అనే ఆయుధంతో ద్వారా రానున్న ఎన్నికలలో బుద్ధి చెప్పాలని, ఆయుధం లేని పోరాటం అవివేకమని, ఓటు అనే ఆయుధంతో పోరాడుదామని అని తెలుగు యవత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఓటర్ నమోదు కార్యక్రమం డిసెంబర్ 9 వ తేదీతో ముగుస్తుండడంతో ప్రసాద్ యువతకు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు, ఓటు రాజ్యాంగం కల్పించిన గొప్ప అయుధమని, మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని, విలువలు పాటించే నాయకుడిని ఎన్నుకుని రాష్ట్ర భవితను కాపాడాలని కోరారు, ప్రతి ఓటు కీలకమేనని, ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త తమ పరిధిలోని ఓటర్లను నమోదు చేసేందుకు బాధ్యతగా వ్యవహరించాలన్నారు, ఓటర్ నమోదు కు కేవలం రెండు రోజుల సమయం మాత్రమే ఉందని ఓటర్ జాబితాలో ఓట్లు లేని వారు, 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ డిసెంబర్ 9 లోపు తప్పనిసరిగా తమ ఓట్లన నమోదు చేసుకోవాలని బెజవాడ ప్రసాద్ సూచించారు.

# ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుంది..



**మోపిదేవి,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే దిశగా ఆలోచిస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల మురుగు డ్రైనేజీని రమేష్ బాబు గురువారం పరిశీలించారు. వెంకటాపురం ప్రధాన కూడలి నుంచి టేకుపల్లి వెళ్లే రోడ్డులో మంగళివాని సింకులో కలిసే మురుగు డ్రైనేజీ పొంగి వరి పొలాలలోకి రావడాన్ని రమేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మోకాలి లోతు పైగా డ్రైనేజీలో దిగి, తానే స్వయంగా వరి పొలాలలోకి వెళ్లి వరి పంట పరిస్థితిని చూశారు. వెను వెంటనే డ్రైనేజీ డి.ఈ పులిగడ్డ వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన డి.ఈ ఘటనా స్థలానికి చేరుకుని మురుగు డ్రైన్ లో నీరు వెళ్లే విధంగా సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కు డీ.ఈ తెలిపారు. రోడ్డు ప్రక్కల ధాన్యాన్ని ఆరబోసిన రైతులకు రమేష్ బాబు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్, నాగాయతిప్ప సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు, వెంకటాపురం సర్పంచ్ తుమ్మా సోములమ్మ, ఉప సర్పంచ్ కొక్కిలిగడ్డ వరుణ్, ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగ మల్లేశ్వరరావు, పిఎసిఎస్ చైర్ పర్సన్ ఆది రాంబాబు, మాజీ ఛైర్మన్ కామిశెట్టి వెంకట సురేష్ బాబు, మాజీ సర్పంచ్ అరజా వెంకట సుబ్బారావు, అబ్బూరి నాంచారయ్య, మండల పార్టీ యూత్ కన్వీనర్ బచ్చు దిలీప్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ చోడాబత్తిన పూర్ణచంద్రరావు, బండారు సూరిబాబు, గ్రామ పార్టీ కన్వీనర్ లు గండు దుర్గారావు, పిండి వెంకటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షులు కోసూరు లెనిన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ లింగం జగదీష్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# తుఫాన్ .. జిల్లాకు రూ.188 కోట్లు నష్టం

- 23,661 హెక్టార్లలో పంట నష్టం .. 423.53 కి..మీ రోడ్లు ధ్వంసం .. జిల్లా కలెక్టర్ ప్రశాంతి



**భీమవరం,కలంకౌంటర్ :** తుఫాన్ కారణంగా జిల్లాలో సుమారు 23,661 హెక్టార్లలో పంట నష్టం కాగా, వివిధ మౌలిక వసతులు దెబ్బతినడం కారణంగా సుమారు రూ.188 కోట్లు నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. జిల్లాలోని 19 మండలాల్లోని 113 గ్రామాలు తుఫాను కారణంగా ఏర్పడిన తీవ్ర వర్షాలు, ఈదురు గాలులు తాకిడికి గురయ్యాయని, 19 గ్రామాలలో నాలుగు మున్సిపాలిటీలోని కొన్ని ప్రాంతాల్లో నీరు చేరిందని, దీని కారణంగా 4,090 మంది ప్రజలు ప్రభావితం అయ్యారని తెలిపారు. మూడు పక్కా గృహాలు, 11 కచ్చా గృహాలు మొత్తం 26 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నా యన్నారు. 12 కచ్చా గృహాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. 79 గృ హాలు స్వల్పంగా దెబ్బతిన్నాయని వాటిలో 46 గుడిసెలు, 16 గృహాల్లోనికి నీరు చేరడం, 17 గృహాల్లో నీరు చేరి 24 గంటలకు మిం చి నిల్వ ఉండడం జరిగిందన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న గృహాలకు సుమారు రూ14 లక్షల నష్టం వాటిల్లిందన్నారు. 32 పశువుల పాకలు దెబ్బతినగా సుమారు రూ 3.2 లక్షలు నష్టం వాటిలిందన్నారు. 423.53 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రహదారులు ఉపరితలం దెబ్బతిన్నాయని, 20 చెట్లు కూలిపోయాయని, రోడ్ల తాత్కాలిక మరమ్మతులకు సుమారు రూ11 కోట్ల ఖర్చవుతుంది అని, శాశ్వత నిర్మాణాలకు సుమారు రూ.165 కోట్ల ఖర్చు కాగలదని అన్నారు. పంచాయతీరాజ్ సంబంధించి 9.7 కిలోమీటర్ల నిడివి గల ఆరు రోడ్లు దెబ్బతినగా తాత్కాలిక మరమ్మతులకు సుమారు 42 లక్షలు, శాశ్వత నిర్మాణాలకు రూ.130 లక్షలు ఖర్చు కాగలదన్నారు. 33 కెవి ఫీడర్ లైన్స్ మూడు, 11 కె.వి ఫీడర్ లైన్స్ 15, 33/11 కెవి సబ్ స్టేషన్ రెండు, 11 కె.వి పోల్స్ 22 దెబ్బతినగా మొత్తం నష్టం సుమారు రూ 13 లక్షలుగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# అంచలంచెలుగా ఎదిగిన రేవంత్ రెడ్డి - మాజీ ఎమ్మెల్యే యరపతినేని




**పిడుగురాళ్ల,కలంకౌంటర్ :** రెండు దశాబ్దాల కాలంలో ఉన్నతమైన స్థానాలకు ఎదిగి అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, అనేక అవమానాలను ఎదుర్కొని తెలుగుదేశం పార్టీలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి ఈ స్థాయికి రావడమనేది చాలా సంతోషకరమని పల్నాడు జిల్లా గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఏ ప్రభుత్వమైనా అధికారం ఉంది కదా అని వ్యక్తుల్ని, పార్టీలను అణచివెయ్యాలని చూస్తే, ఆ తిరుగుబాటు ఎలా ఉంటుందో రేవంత్ రెడ్డి జీవితం ఒక ఉదాహరణ. ఆరోజు ఉన్న ప్రభుత్వం, కూతురు పెళ్లికి కూడా రాకుండా అరెస్టు చేసి జైల్లో పెడితే కోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకుని ఆ కార్యక్రమానికి హాజరై మళ్ళీ జైలుకు వెళ్లాల్సిన పరిస్థితిలో 2018 ఎన్నికల్లో అధికారాన్ని ఉపయోగించి శాసనసభ ఎన్నికల్లో ఓడించినా, మరలా 2019 పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి పీసీసీ అధ్యక్షుడిగా, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి కీలకంగా వ్యవహరించిన వ్యక్తి, అతి తక్కువ కాలంలో అత్యున్నత పీఠం అధిరోహించిన వ్యక్తి రేవంత్ రెడ్డి. వైసీపీ పార్టీ రేపు 2024 లో జరగబోయే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించబోతున్నారు. డిపాజిట్లు కూడా రాని పరిస్థితి వైసీపీ అభ్యర్థులకి. ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా రాని పరిస్థితి వైసీపీ పార్టీకి. అనేక అలవిగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వ్యవస్థలన్నింటినీ కూడా గుప్పెట్లో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుని సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. పేదవాళ్ల సంక్షేమం పట్ల ఏమాత్రం శ్రద్ధ చూపని వ్యక్తి, అన్ని పథకాలను రద్దుచేసి సొంత పథకాలు పెట్టి మైనింగ్ , శాండ్ , లిక్కర్ని గుప్పెట్లో పెట్టుకుని మరి సొంత కంపెనీలో తయారు చేసే లిక్కర్ వల్ల వేలాదిమంది చనిపోవడానికి కారకుడైన వ్యక్తి, రాజధాని అమరావతిని కూడా కట్టకుండా ధ్వంసం చేసి, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన వ్యక్తి, మూడు రాజధానుల పేరుతో కపట నాటకం ఆడిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి.. దీనికి ఉదాహరణే మొన్న నవంబర్ 29 నైట్ తెలంగాణలోని చీకటి మిత్రుడ్ని గెలిపించడానికి నాగార్జునసాగర్ డ్యాం వద్ద ఆడిన నాటకం అది నిరూపించింది. దాదాపు 1500 మంది పోలీసుల్ని రాత్రుళ్ళు చలిలో అక్కడ నీ స్వప్రయోజనం కోసం పంపించి, ఇబ్బందులకు గురిచేసి అప్రదిష్టపాలు చెందింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. నీళ్లు కావాలంటే కృష్ణ ట్రిబ్యునల్ ని సంప్రదించాలి. లేకపోతే ప్రభుత్వాల తోని సంప్రదించాలి. అంతే గాని నాగార్జునసాగర్ డ్యామ్ కి వెళ్లి రౌడీయిజం చేసినట్టుగా 13 గేట్లు మావి, మా ప్రాంతం అని 2000 క్యూసెక్కుల నీటిని వదలటం, మళ్లీ కృష్ణ ట్రిబ్యునల్ ఆపివెయ్యడం, ఇవన్నీ కూడా చూస్తే మీ చీకటి పరిపాలనకి, నీ అసమర్ద పరిపాలనకి నిదర్శనాలు. అందుకే నేడు తెలంగాణ ఎన్నికల ఫలితాలే రేపు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కూడా రిపీట్ అవుతాయి... గత ప్రభుత్వం రేవంత్ రెడ్డి పట్ల దురుసుగా వ్యవహరించి అరెస్టు చేయించిన పోలీసులే ఈరోజు రేవంత్ రెడ్డికి సెల్యూట్ చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి. అందుకే ప్రకృతి గొప్పది. ప్రజాస్వామ్యం గొప్పది. ఇష్టారాజ్యంగా చంద్రబాబు మీద, లోకేష్ మీద, పార్టీ నాయకుల మీద అమానుషంగా సిఐడి ని జేబు సంస్థలుగా మార్చుకొని పత్రికా ప్రకటనలు ఇచ్చి అడ్డగోలుగా వ్యవహరిస్తే, ఇదే అధికారులు దానికి బాధ్యత వహించాలి. గతంలో తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్లు సంపాదించి ఈడీ, సీబీఐ కేసుల్లో ఇరుక్కుని, అనేకమంది మంత్రుల్ని, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్ని జైలుకు పోవడానికి కారకుడైన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్ లో డా బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుపరచండి.

# పొగాకు పంట పట్ల రైతులు జాగ్రత్తలను తీసుకోవాలి! ఏ ఎస్ చైనా రా మ్ మీనా



**కందుకూరు,కలంకౌంటర్ :** పొగాకు బోర్డు కందుకూరు ఒకటవ వేలం కేంద్రం వేలం నిర్వహణ అధికారి చైనా రామ్ మీ నా మిచౌంగ్ తుఫాన్ వలన ప్రభావితం అయిన పొగాకు పంటను పరిశీలించారు. 26 వ పొగాకు కేంద్రం పరిధిలోని సింగర బోట్ల పాలెం, హాజీ పాలెం, వెల్లటూరు, రావులకొల్లు, చె న్ని పాడు, బాలి రెడ్డిపాలెం , మేకపాడు తదితర గ్రామాల్లో పొగాకు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. మొదటగా పంట వేసిన పొలాలలో నీరు లేకుండా చూడాలని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా పొలంలో మురుగు నీటివసతి కల్పించి నీరు నిలవకుండా చూడాలని అన్నారు. లేత తోటలలో చనిపోయిన మొక్కల స్థానములో మరల మొక్క వేసేటపుడు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 50% (బ్లైటాక్స్ ) 20 గ్రా మందును 10 లీ నీటిలో కలిపి మొక్క పాదులల్లో పోసి నాటుకోవడం మంచిదని తెలిపారు. వర్షము ఆగిన తరువాత మొక్కల మొదలులో గాని వీలైతే గసిక వేసి ఎకరాకు 25 కేజిల అమ్మోనియం సల్ఫేట్ చల్లుకోవాలని ఆయన చెప్పారు. 1% పొటాషియం నైట్రేట్ 100 గ్రాములు 10 లీటర్ల నీటిలో కలిపిన ద్రావణాన్నిమొక్కలపై వీలైనంత త్వరగా పిచికారి చేయాలని సూచించారు. పొలాలు ఆరిన వెంటనే అంతర సేద్యము చేసినట్లయితే మొక్క వేరువ్యవస్థకు గాలి ప్రసరణ జరిగి మొక్కకు కావలసిన పోషకాలు అంది పెరుగుదలకు తోడ్పడుతుందన్నారు. వర్షాలు ఆగిన తరువాత పొగతోటలలో తెగుళ్ళు సోకటానికి ఆస్కారము వుంటుందని ఆయన తెలియ జేశారు. లద్దె పురుగు ఉదృతి ఎక్కువగా ఉన్నట్లైతే ఇమామెక్టిన్ బెంజోయెట్ (ప్రోక్లెమ్) 5 గ్రా మందును 10 లీ కలిపి కానీ నోవాల్యురాన్ (రిమోన్ 10) 10 మి. లీ మందు 10 లీ కలిపి కాని పిచికారి చేయాలని అన్నారు. భూమిలో అధిక తేమ ఉన్నప్పుడూ, అధిక వర్షములు పడినప్పుడు, గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఆకుమచ్చ తెగులు రావడానికి ఆస్కారం ఉంటుందని వివరించారు. గత పంట కాలములలో నల్ల కాడ తెగులు కనిపించిన పొలములలోనూ, మురుగు నీరు వెంటనే బయటకి పోయే సౌకర్యం లేని పొలములలోనూ, నల్ల కాడ తెగులు ఆశించే అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. కాబట్టి మైలుతుత్త ద్రావణం (10 లీ నీటిలో 20 గ్రా కాపర్ సల్ఫేట్ మరియు 20 గ్రా సున్నం) లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 50% (బ్లైటాక్స్ ) 20 గ్రా మందును 10 లీ నీటిలో కలిపి మొక్క పాదులల్లో ఈద్రావణం పోయాలి. మెటలాక్సిల్ 8% ం మాంకోజబ్ 64% (రెడొమిల్) 20 గ్రా 10 లీ నీటిలో లేదా అజోక్సిస్ట్రోబిన్ డైఫెనోకొనజోల్ ం (అమిస్టార్ టాప్) 10 మి.లీ మందును 10 లీ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఆయన వెంట , రైతులు ఉన్నారు.

# జహంగీర్ బాషా కుటుంబాన్ని పరామర్శించిన తుమాటి



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణంలోని స్వీట్ షాపు జహంగీర్ బాషా గారు ఇటీవల ఆకస్మిక మృతి చెందియున్నారు. స్వీట్ షాపు జహంగీర్ బాషా ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పిన ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన మండలి సభ్యులు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని నరేంద్రమోడీ హామీ

- రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ
- తెలంగాణ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌కు శుభాకాంక్షలు
- రాష్ట్రానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని హామీ

**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఇంగ్లిష్, తెలుగు భాషలలో ప్రధాని ట్వీట్ చేశారు. తెలంగాణకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. 'తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి అభినందనలు. రాష్ట్ర ప్రగతికి, పౌరుల సంక్షేమానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తానని నేను హామీ ఇస్తున్నాను' అంటూ ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరయ్యారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు ఎల్బీ స్టేడియంకు తరలి వచ్చారు.

# యువతరం కోసమే నా పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు అడగలేదు? ఉత్తరాంధ్ర ప్రజలకు వైసీపీ నేతలు నష్టం చేస్తున్నారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ (డీసీ) లాభాలో బాటలో ఉందంటే నేను చేసిన కృషే కారణం. స్టీల్ ప్లాంట్ గురించి ఒక్కరు మాట్లాడటం లేదు. జనసేనకు అండగా నిలబడితే స్టీల్ ప్లాంట్ కోసం నేను పోరాటం చేస్తా. ఏ అధికారం లేని నేనే ఇంత చేస్తుంటే.. వైకాపా నేతలు ఎంత చేయాలి?. జనసేనకు ఒక్క ఎంపీ ఉంటే.. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు గనులు తెచ్చే వాడినని పవన్ కల్యాణ్ వివరించారు.

**సీఎం ఎవరనేది నేను..చంద్రబాబు కలిసి నిర్ణయిస్తాం :** జీవితంలో ఎన్నో అపజయాలు ఎదుర్కొన్నా. నా ఓటమి తర్వాత కూడా విశాఖ ప్రజలు నాతో ఉన్నారు. విశాఖ ప్రజలు నాపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం గట్టిగా నిలబడాలి. ఏం జరిగినా జనసేనను మరో పార్టీలో విలీనం చేయను. ఈ రాష్ట్రంలో ఆడపిల్లలకు భద్రత కావాలి. ఆడపిల్లల అదృశ్యంపై మాట్లాడితే నన్నంతా ఎగతాళి చేశారు. అమిత్ షా లాంటి వ్యక్తులు చెబితేనే నేను మాట్లాడా. ఈ ప్రభుత్వం పోలీసులను సమర్థంగా వినియోగించడం లేదు. తెదేపా-జనసేన ప్రభుత్వం వస్తే పోలీసు శాఖకు పూర్వవైభవం తీసుకొస్తాం. సమర్థులైన పోలీసు అధికారులను నియమించి శాంతిభద్రతలు కాపాడుతాం. బాధ్యతగా మాట్లాడేవారు ఉంటేనే వ్యవస్థలు సరిగా పనిచేస్తాయి. గెలిచిన అన్ని చోట్లా విజయం సాధిస్తేనే మనం బాగా సేవ చేయగలం. రాష్ట్రంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు రావాలి. విడిపోయిన రాష్ట్రానికి మేలు జరుగుతుందనే 2014లో భాజపాకు మద్దతిచ్చా. వచ్చే ఎన్నికల తర్వాత రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాల్సి ఉంది. సీఎం ఎవరనేది నేను, టీడీపీ అధినేత చంద్రబాబు కలిసి నిర్ణయిస్తామని పవన్ అన్నారు.

**నిరుద్యోగులకు అన్యాయం :** 151 సీట్లతో వైసీపీని గెలిపించినా ఇప్పటి వరకూ ఒక్కటీ సరైనా ఉద్యోగం ఇవ్వలేదని, నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పోరాటం.. అన్ని జిల్లాలను ఏకం చేసిందని, విశాఖ ఉక్కు అంశం భావోద్వేగంతో కూడినది అని పవన్ అన్నారు. ఇదే విషయాన్ని కేంద్ర పెద్దలకు చెప్పానని, విశాఖ ఉక్కుపై తన అభిప్రాయాన్ని అమిత్ షా గౌరవించారని తెలిపారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ప్రయత్నం చేయగలిగామన్నారు. యువత కోసమే తన ఆలోచన అంతా అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఏపీలో టీడీపీ-జనసేన ప్రభుత్వానిదే అధికారం. 2024 ఎన్నికల్లో జగన్ ఘోరంగా ఓడిపోతారు. మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణను అభివృద్ధి చేసిన కేసీఆరే ఓడిపోయారని నాగబాబు అన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు



**కందుకూరు,కలంకౌంటర్ :**తుఫాను నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా కందుకూరు నియోజకవర్గం లో పంటలు కోల్పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నియోజవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు బుధవారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం లోని ప్రజలు అధిక శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత రెండు మూడు సంవత్సరాలుగా సకాలంలో వర్షాలు లేక పంటలు సాగులేక వరుసలు బాట పడుతున్న వైనం ప్రభుత్వ నివేదికలే తెలుపుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం మెట్ట ప్రాంతాల్లో సాగుచేసిన అపొగాకు మినుము మిరప పంటల సాగుపై వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయని అన్నారు రైతులు ఆవేదంతో విలవిలాడుతున్నారని అన్నారు. వేణు వెంటనే పంటల నష్టాన్ని గుర్తించి సర్వే చేసి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులు పక్షాన సిపిఐ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు.


# కోటి దీపోత్సవం






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో కోటి దీపోత్సవం కార్యక్రమం అత్యంత వైభవం గా నిర్వహించారు.

## ఎలక్షన్ బాబు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీకాంత్




**కందుకూరు,కలంకౌంటర్ :** యర్రగొండపా లెం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం, యర్ర గొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు జన్మదిన వేడుకలలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ కంచ ర్ల శ్రీకాంత్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఎర్రగొండ పాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరటం ఖాయమని అన్నారు.

## పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగోండపాలెం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆహ్వానం మేరకు...యర్రగొండపాలెం పట్టణం లో నూతనంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్న కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు.

## ఏపీలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్–2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. డిగ్రీ, ఆపై విద్యార్హత కలిగిన వారు గ్రూప్–2 ఉద్యోగాలకు అర్హులు. నూతన సిలబస్ ప్రకారమే గ్రూప్–2 పరీక్ష ఉంటుందని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. మొత్తం 897 పోస్టుల భర్తీకి గ్రూప్–2 నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 331 ఎగ్జిక్యూటివ్, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి. ఈనెల 21 నుంచి జనవరి 10 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. గ్రూప్–2 ఉద్యోగాలకు స్క్రీనింగ్ పరీక్ష (ప్రిలిమినరీ పరీక్ష) ఫిబ్రవరి 25న నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులను ఏపీపీఎస్సీ నిర్ణయించిన నిష్పత్తి ఆధారంగా మెయిన్ పరీక్షకు షార్ట్‌లిస్ట్ చేస్తారు. మెయిన్ పరీక్ష తేదీలను తర్వాత ప్రకటిస్తారు. మెయిన్ రాత పరీక్షలో మెరిట్ ఆధారంగా అభ్యర్థులకు కంప్యూటర్ ప్రొఫిషియన్సీ పరీక్ష నిర్వహిస్తారు. స్క్రీనింగ్ పరీక్ష ఆఫ్‌లైన్ మోడ్(ఓఎంఆర్)లో ఆబ్జెక్టివ్‌విధానంలో ఉంటుంది. అలాగే, మెయిన్ పరీక్ష కూడా ఆఫ్‌లైన్ మోడ్‌లోనే నిర్వహిస్తారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం

- రైతులు నుంచి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం
- ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ వచ్చే చర్యలు తీసుకుంటాం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు




**విజయవాడ,కలంకౌంటర్ :** రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకోవడం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం పెరవల్లి మండలం పెరవల్లి కానూరు ముసలిమర్రు తీపర్రు గ్రామాల్లో మిచాంగ్ తూఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వలన నేలవాలిన వరిపంటలను పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావు, నిడదవోలు శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ధాన్యంలో తేమశాతం తేడాను పరిగణలోకి తీసుకొని రైతుకి, మిల్లర్లకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. రైతులు పంపిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరితగతిని అన్ లోడింగ్ అయ్యేలా చూడాలన్నారు. ఆఫ్లైన్ మరియు ఆన్లైన్ విధానంలో ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామన్నారు. నష్టపోకుండా వారి పంట నష్టపరిహారాన్ని లెక్కించి ఆ మేరకు ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ అందించే విధంగా ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలుస్తుందన్నారు. మిచౌంగ్ తుఫాను వలన వరితోపాటు ఉద్యాన పంటలకు సంబంధించి అరటి ఇతర పంటలకు దెబ్బతిన్న వాటిని అధికారి యంత్రాంగం గుర్తించి ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. శాసనసభ్యులు జి.శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ రైతులకు అండగా ఈ ప్రభుత్వం ఉందని రైతాంగం ఎవరు అధైర్య పడవద్దని చెప్పారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వారికి అండగా నిలవాలన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఏ ఒక్క రైతు నష్టపోకుండా ప్రతి గింజ కొని రైస్ మిల్లులకు తరలించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. నిన్న సాయంత్రం నుంచి కోసిన ధాన్యం మాత్రమే పొలాల్లో ఉన్నాయి, దాన్ని కూడా త్వరితగతిన తరలించి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని ప్రభుత్వం వారికి తోడుగా ఉంటుందని రైతులకు ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో టోరంటో వంటి సుడిగాలుల వలన వరితోపాటు అరటి కూడా దెబ్బన్నదని, రైతులకు ఇన్సూరెన్స్ తో పాటు ఇన్పుట్ సబ్సిడీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్ మాధవరావు, సివిల్ సప్లైస్ డియం రాజు, పెరవలి మండల మండల వ్యవసాయశాఖ అధికారి, పెరవలి మండల ఎంపీపీ, స్టేట్ డైరెక్టర్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం ఎన్.సి.సి విద్యార్థులు



**కందుకూరు,కలంకౌంటర్ :** జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్.సి.సి క్యాడెట్ల. సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలులో జరిగిన విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం ఎన్.సి.సి విద్యార్థులు. యుద్ధంలో మరణించిన, శాశ్వత అంగవైకల్యం కలిగిన మాజీ సైనికులు, ప్రస్తుతం సైన్యంలో సేవలందిస్తున్న సైనికులు మరియు వారి కుటుంబాల యొక్క పునరావాసం మరియు వారి సంక్షేమం కోసం, మీ వంతు స్వచ్ఛందంగా విరాళాలు అందించి సైనికులకు మేమున్నామని భరోసా కల్పించాలని ఆశిస్తూ స్వచ్ఛంద విరాళాల సేకరణ కార్య క్రమంలో పాల్గొనడం హర్షదాయకమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వ్యక్తం చేశారు.




## సి ఎం రాక సందర్బంగా భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్

–బాపట్ల,కలంకౌంటర్ :




# తెలంగాణలో ఓటు వేసిన వారి వారి ఓట్లను ఏపీ లో తొలగించాలి



**విజయవాడ,కలంకౌంటర్ :** జిల్లా వ్యాప్తంగా ఉన్న డూప్లికేట్ ఓట్లను తొలగించాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కి ఆధారాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ తెలంగాణలో ఓటు వేసిన వారిని తిరిగి ఆంధ్రప్రదేశ్ లో ఓటు వేయకుండా చూడాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు పారదర్శంగా జరగాలనేది సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్ష అని అన్నారు. దేశంలో గాని రాష్ట్రంలో గాని వ్యవస్థలను మేనేజ్ చేయడం లో చంద్రబాబు దిట్ట అని అన్నారు. మోసాలు చేయడమే ప్రధాన అజెండాగా పెట్టుకొని పని చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న డూప్లికేట్ ఓట్లను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు తాను చేసిన తప్పులను ఇతరులపై నెడుతూ తనకున్న పచ్చ మీడియా సహకారం తో దృశ్రప్రచారాన్ని ఒడిగడుతుంటారన్నారు. ఢిల్లీ వెళ్లి జాతీయ మీడియాలో అబద్ధాలు చెప్పేందుకు యత్నిస్తున్నారని ఆయన మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. ముఖ్యంగా డబల్ ఎంట్రిలను లను తొలగించాలని కోరినట్టు తెలిపారు. అర్హులైన వ్యక్తికి దేశంలో ఒక చోట ఓటు ఉండాలనేది వైకాపా విధానమన్నారు. ఇదే అంశాన్ని ఇప్పటికే పలుమార్లు ఎన్నికల కమిషన్ కు తెలియజేశామని తెలిపారు.

# ఆవిష్కరణ





**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం వారు ప్రచురించిన శ్రీ కనకదుర్గా వైభవం – ఉపాసనా విధానం (పరిశోధనాత్మక గ్రంథం ) ను ఆవిష్కరణ చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ , హెూం శాఖ మంత్రి వనిత , శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాస్ రావు, మల్లాది విష్ణు , మేయర్ భాగ్య లక్ష్మి, దేవాదాయ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కారికాల్ వళవెన్, దేవాదాయ కమీషనర్ సత్యనారాయణ, శ్రీ కనకదుర్గ దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి కేయస్ రామరావు, గ్రంధ రచయిత ఎస్. ఎల్. సీతారామాంజనేయ శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రచయిత సీతారామాంజనేయ శర్మ కి ప్రశంసా పత్రం బహుకరించారు.

# నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి - మాజీమంత్రి కొల్లు రవీంద్ర







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** తుఫాన్ ప్రభావంతో పెద పట్నం , సత్ర వానిపాలెం, బొట్లవాని పాలెం, కానూరు, తాళ్ల పాలెం, గ్రామాలలో నీట మునిగి దెబ్బతిన్న వరి, వేరుశనగ, మినుము పంటలు. ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోవడంతో మొత్తం పొలాలు నీళ్లతో నిండి పోయి, అమ్ముకోవడానికి వీలు కాకుండా కుళ్లిపోయి నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించి తక్షణమే అధికారులు స్పందించి రైతాంగానికి ఇన్సూరెన్స్ కింద ఆదుకోవాలని కోరిన మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర.. వారితో పాటు మచిలీపట్నం నియోజకవర్గ రూరల్ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో తుపాను కారణంగా కుల గణన వాయిదా

- ఈ నెల 9న జరగాల్సిన సమగ్ర కుల గణన వాయిదా
- తుఫాన్ కారణంగా జరిగిన పంటనష్టం పై అధికార యంత్రాంగం నిమగ్నం
- ఈ సమయంలో తుఫాన్ నష్టం కారణంగా రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉన్న దృష్ట్యా వాయిదా
- మీడియాతో రాష్ట్ర సమాచార, బీసీ సంక్షేమ శాఖల మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్



**అమరావతి, కలంకౌంటర్ :** రాష్ట్రంలో ఈ నెల 9 వ తేదీనుంచి జరగాల్సిన కులగణన వాయిదా వేసినట్లు రాష్ట్ర సమాచార, బీసీ సంక్షేమ శాఖల మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ వెల్లడించారు. తాడేపల్లిలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ తుపాను కారణంగా వాయిదా వేశామని స్పష్టం చేశారు. తుఫాను వల్ల రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రాంతాలలో పంటనష్టం సంభవించిందని అధికార యంత్రాంగం అంతా సహాయ కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని తెలియచేశారు. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నాక త్వరలో కులగణన తేదీని ప్రకటిస్తామన్నారు. ప్రకృతి విపత్తులు సర్వసాధారణం అని దానికి ఎవరు అతీతులు కాదని అన్నారు. తుఫాన్ పై కూడా చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. ఓ పక్క అధికారులంతా పంటవల్ల నష్టపోయినవారిని ఆదుకునేందుకు సహాయకార్యక్రమాలలో ఉంటే తిండి పెట్టలేదని, నష్టపరిహారం ఇవ్వలేదని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో వాలంటీర్, సచివాలయ వ్యవస్థ మనకు ఉందని తెలియచేశారు. తుఫాన్ పై ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందని తెలిపారు. చంద్రబాబు అధికారం కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాడని విపత్కర పరిస్దితులలో రాజకీయాలు కూడదని హితవు చెప్పారు.

# రైతులను పరామర్శించిన జనసేన పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణ





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నియోజకవర్గ మండల పరిధిలో వివిధ చోట్ల తుఫాన్ కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ. బుద్దాల పాలెం,బొర్రపోతు పాలెం గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. కొన్ని చోట్ల ఒడ్డుకు చేర్చిన ధాన్యం మొలకలు వచ్చాయని రైతులు రామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. రైతుకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో భరించి ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతికిన ప్రభుత్వం కొనుగోలు చేయాలని అలాగే కూలిపోయిన దెబ్బతిన్న ఇళ్లకు వెంటనే నష్టపరిహారాన్ని అందించాలని అధికారుల పర్యవేక్షణ కొరవడిందని తుఫాను బాధిత ప్రాంతాలను అధికారులు పర్యవేక్షించి నష్టపోయిన బాధితులను వెంటనే ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు బొర్రపోతు పాలెం,బుద్దాలపాలెం జన సైనికులు పాల్గొన్నారు

# వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు





**మచిలీపట్నం,కలంకౌంటర :** వాసవి క్లబ్ ఐ పి ci యండూరి సురేష్ – సుమ దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లోపల్లపోతు రంగనాయకులు, వేముల శిరీష,శ్రీకాకోళపు రేణుకా రాణి,ఉడత్తు శ్రీనివాస్, జయవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com

